



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 180 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 02 అక్టోబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




### బిసి హక్కుల కోసం బిఆర్ఎస్

# ఉద్యమించాలి

### వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా

### స్థానిక ఎన్నికలపై గందరగోళం తొలగించాలి: కవిత



మిగతా 2 లో






### జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం

# రేవంత్ కసరత్తు

### సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ

### గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్1(సమయజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు.

మిగతా 2 లో



### గాజాపై కొనసాగిన

# ఇజ్రాయిల్ దాడులు

### తాజాగా 30మంది పాలస్తీనియన్ల దుర్మరణం

**గాజా,అక్టోబర్1(సమయజ్యోతి):** గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో 30 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే? బుధవారం ఉదయం గాజా నగరానికి తూర్పున ఉన్న జీ టౌన్‌లో అల్ ఫలు?? స్కూల్‌పై క్షిపణి దాడికి పాల్పడింది.

మిగతా 2 లో

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి

**తిరుమల,అక్టోబర్1(సమయజ్యోతి):** శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించు కున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందా నామస్మరణతో వీధులు మార్మో గాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ




### కేంద్ర కేబినేట్ కీలకనిర్ణయం

### 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం

### ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు

**న్యూఢిల్లీ,అక్టోబర్1(సమయజ్యోతి):**



### డిసెబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

### కేంద్రప్రభుత్వ వర్గాల వెల్లడి

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

-2028లో అధికారంలోకి వస్తాం

-బిసిరిజర్వేషన్లపై చిత్తశుద్దిలేని కాంగ్రెస్

-మీడియా సమావేశంలో

బిజెపి అధ్యక్షుడు రామ్

మిగతా 2 లో



# నేషన్ ఫస్ట్




**న్యూఢిల్లీ,అక్టోబర్1(సమయజ్యోతి):** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ

మిగతా 2 లో

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

-సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం

-తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట

-ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా

-నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి

మిగతా 2 లో



# గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

## తాజాగా 30మంది పాలస్తీనియన్ల దుర్మరణం

మొదటిపేజీ తరువాయి

ఈ స్కూల్లోనే వంద లాది మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్షిపణి దాడిలో 34 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అలాగే గాజా నగరానికి తూర్పున ఉన్న దరాజ్ పరిసరాల్లోని ఒక ఇంటిపై ఇజ్రాయిల్ సైన్యం బాంబు దాడికి పాల్పడంతో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయని మీడి యా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, అక్టోబర్ 7 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకూ ఎన్నో భవనాలు, పాఠశాలలు బాంబుల దాడికి కూలిపోయాయి.

మొదటిపేజీ తరువాయి

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

## సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ

## గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం

సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులక తీపివార్త

## 3శాతం డిఎ పెంపునకు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ,అక్టోబర్1(సమయజ్యోతి):**

ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ధి పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

# మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

## ఆస్పత్రిలో చేరిక..నిలకడగా ఆరోగ్యం

**బెంగళూరు,అక్టోబర్1(సమయజ్యోతి):**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ లో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే (83) స్వల్ప అస్వస్థతతో బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆసుపత్రిలో బుధ వారం చేరారు. ఆయన గుండెకు పేస్‌మేకర్ అమర్చాలని వైద్యులు సూచిం చారని ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. తన తండ్రి ఆరోగ్యం నిలకడగా ఉందని సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో తెలిపారు. 'ఖర్గేకు జ్వరం, కాలు నొప్పి కారణంగా మంగళవారం నాడు ఆసుపత్రిలో చేర్చాం. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆందోళన పడాల్సిన పని లేదు. వైద్యుల పర్య వేక్షణలో ఉన్నారు' అని కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి.అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది.తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పన తో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. .

# నేషన్ ఫస్ట్

మొదటిపేజీ తరువాయి

నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్‌ఎస్‌ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్‌ఎస్‌ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్‌ఎస్‌ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్‌ఎస్‌ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్‌ఎస్‌ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన



ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

మొదటిపేజీ తరువాయి

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

**కరీంనగర్,అక్టోబర్1(సమయజ్యోతి):**

కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# డిసెబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

## కేంద్రప్రభుత్వ వర్గాల వెల్లడి

**న్యూఢిల్లీ,అక్టోబర్1(సమయజ్యోతి):**

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5-6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్-రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఈ ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించలేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండుసార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్-మోదీలు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

మొదటిపేజీ తరువాయి

# కేంద్ర కేబినేట్ కీలకనిర్ణయం

## 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం

## ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు

**న్యూఢిల్లీ,అక్టోబర్1(సమయజ్యోతి):**

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిపల్లె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్రంలో. .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, .వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

మొదటిపేజీ తరువాయి

# బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

## వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా

## స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత

**హైదరాబాద్,అక్టోబర్1(సమయజ్యోతి):**

బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# సమర్ధంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

## -సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం

## -తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట

## -ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా

## -నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్1(సమయజ్యోతి):**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది.

# రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారి రక్తదానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

గత కొన్ని రోజులుగా రక్త హీనతతో బాధపడుతు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బేల మండలం పోనాల గ్రామానికి చెందిన సర్వర్ జాన్వీకు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని రిమ్స్ వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు.దీంతో వైద్యుల సూచన మేరకు వారు ఆదిలాబాద్ లియువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రుపేష్ రెడ్డి నీ సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ఆధ్వర్యంలో ఓ యువకుడు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారికి అవసరం రక్తం అడిగిన వెంటనే లితాంసి మండలం బండల్ నాగపూర్ గ్రామానికి చెందిన కృష్ణలి అనే వ్యక్తి ద్వారా బుధవారం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో రక్తదానం చేయించారు.దీంతో అత్యవసర సమయంలో స్పందించిన సామ రుపేష్ రెడ్డి తో పాటు రక్తదానం చేసిన యువకుడికి కుటుంబ సభ్యులు సర్వర్ బలిరం కృతజ్ఞతలు తెలిపారు.యువజన కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు రంజిత్ రెడ్డి ఉన్నారు.



# ఇంచార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్ కుమార్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్


జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో బుధవారము కలెక్టర్ హరితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.



# శరన్నవరాత్రి ఉత్సవాలు.. పోలీసు నిబంధనలు పాటించాలి: సిపి సాయి చైతన్య

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

శరన్నవత్రోత్సవాల నిర్వాహకులు పోలీసు నిబంధనలు పాటించాలని సిపి సాయి చైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదని, ముఖ్యంగా జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాని, విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని అన్నారు. ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదని, పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని పేర్కొన్నారు. ఊరేగింపులు, సభల నిర్వహణ, ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేదం గలదని, ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలని అన్నారు. మాల్స్, సినిమా ధియేటర్స్, హెూటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలని, ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాలని కోరారు. డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించ దలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు, ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ, అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని, అటువంటి వారికి అద్దెకు ఇస్తే ముందస్తుగా వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ కి తెలియజేయాలని, ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏ సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి ధియేటర్లను అనుమతించరాదని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల వికృత అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయని, సాధారణంగా రోడ్డు వినియోగదారులకు ముఖ్యంగా మహిళలు, పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుందని, కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే, వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు / ఎస్.ఐ లకు ఉత్తర్వులు జారీ చేసినట్లుగా పేర్కొన్నారు.




# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లో బుధవారం కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.



# ఎస్సారెస్పీ లోకి దూకి మహిళా ఆత్మహత్య

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామానికి చెందిన రాంబర్తి మమత (38), ఎస్సారెస్పీ వరద కెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకుందని, మృతురాలి తమ్ముడు భూస సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్లుగా బాల్కొండ ఎస్ఐ కె. శైలంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మృతురాలి శవము లభ్యమైందని వెల్లడించారు. మృతిరాలికి భర్త నరేష్ ఉన్నారు.

# బతుకమ్మ సంబురాలు.

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్

మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్ర పండుగైన బతుకమ్మ ఉత్సవాలను గుడిహత్నూరు మండలం లోని లింగాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మహిళల కోసం నిర్వహించిన వివిధ పోటీలలో మాంగ్ సమాజ్ మహిళలు, బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని, ముగ్గుల పోటీలో గెలిచిన వారికీ బహుమతులు అందించడం జరిగిందని మాంగ్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గాడేకర్ పరశురామ్ మాంగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోతివార్ శ్రీహరి,ఉపాధ్యక్షులు అశోక్, ఖోబ్రజి ,విశ్వనాథ్,శుభం కమిటి సభ్యులు మొతివార్ గణపత్, మోతివార్ చంద్రకాంత్ , మొదలగు గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు హాజరైనారు



# ఎంబీబీయస్ లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత పట్టణానికి చెందిన ఎస్. అంకిత, ఎస్. మాధురి, కిషోర్ కుమార్, హాసిని ఇటీవల విడుదలైన నీట్ 2025 ఫలితాలలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన సందర్బంగా బి. ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులను శాలవతో ఘనంగా సన్మానం చేసి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో మెడికల్ కళాశాలలు నెలకొల్పి పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకొచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. వైద్యవిద్యలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హె. బి. రాజేందర్ సింగ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎస్. ఏ. రాజు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వి. భూషణ్ గౌడ్, బి. ఆర్. ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నర్సిములు గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్. చిన్న బాలరాజు, న్యాయవాది ఎస్. అబ్రహం,మాజీ కౌన్సిలర్ లెనిన్, మాజీ కోఆప్షన్ సభ్యులు షాన్ వాజ్ ఖాన్, బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు జింక రవి, శంషీర్, హెూటల్ నబి, కోరి శ్రీను, విజయ్ కుమార్ ఫొటో ల్యామినేషన్, శరత్, క్రాంతి,పట్నం సూరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణా

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో అక్టోబర్ 01.

జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ల వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు శిక్షణా కార్యక్రమం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఆర్వోలకు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలకు తగిన విధులు, బాధ్యతలు ఎలా నిర్వహించాలి అనే అంశంపై విపులంగా అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ రోజు నిబంధనలు, ఎలక్షన్ మెటీరియల్ వినియోగం, ఎటువంటి లోపాలు లేకుండా విధులు నిర్వర్తించాలన్న విషయాలు అధికారులకు వివరించారు.గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపర్చుడంలో ప్రతి అధికారికి పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగ న్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భ మున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్ధలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు. 'పితామహా., నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషాసురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషా సురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషా సురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశ వంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రా యుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడై నాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది.

## ఈ రోడ్డుకు ఎన్నాళ్ళకి విముక్తి లభిస్తుంది

**పిట్లం, (సమయజ్యోతి రిపోర్టర్) అక్టోబర్ 01**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రం గూండా సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల మీదుగా మాసంపల్లి కిష్టాపూర్ నాగధర్ సంజీవపేట్ మీదుగా నారాయణఖేడ్ ఈ యొక్క రోడ్డు కొన్నేళ్లుగా మోక్షం లభించడం లేదు పిట్లం మేజర్ గ్రామపంచాయతీ కావడం తో పిట్లం కు రాకపోకలు సాగుతుంటాయి వీళ్ళ తరబడి ఎదురుచూస్తున్న ప్రజలు ఇప్పటివరకు ఈ రోడ్డుకు లభించకపోవడం వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ యొక్క రోడ్డు గత కొన్ని ఏళ్లుగా ఎదురుచూసిన ప్రయోజనం లేదు ఇట్టి రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన మరియు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వీరి నిర్లక్ష్యానికి నిదర్శనం ఈ యొక్క రోడ్డు ద్వారా రోజుకు వందలాది వాహనాలు నడుస్తుంటాయి చిన్నపాటి వర్షం పడితే చాలు గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు జరిగే అవకాశాలు ఉన్నాయి ఈ మట్టి రోడ్డు గుంతల మయంగా మారింది ఈ యొక్క రోడ్డు గుండా వెళ్లాలంటే వాహనదారులు ఎక్కడ గుంతల పడి ప్రమాదాలు జరుగుతాయని భయపడుతున్నారు మరి జూకల్ ఎమ్మెల్యే మరియు పిట్లం ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉన్నత అధికారులు వెంటనే ఈ యొక్క రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని ఈ రోడ్డు సాంక్షన్ అయ్యి ఏళ్లు గడుస్తున్నా కాంట్రాక్టర్ మాత్రం పట్టించుకోవడం లేదు ఇకనైనా ఈ యొక్క రోడ్డును త్వరలో ప్రారంభించాలని ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నది అధికారులు వెనువెంటనే ప్రారంభించి మోక్ష లభించేలా చర్యలు తీసుకోవాలని



వాహనదారులు కోరుచున్నారు పిట్లం కల్హేర్ రెండు మండలాల రెండు మండలాల మధ్య ఉన్న ఐవంతెన బ్రిడ్జి గత కురిసిన వర్షాలకు వంతెన గుంతలు ఏర్పడి బ్రిడ్జి ఇనుప రాడ్లతో తేలి ఉన్నాయి ఈ యొక్క రోడ్డు గుండా అధికారులు ప్రజా ప్రతినిధులు వెళుతూ ఉంటారు కానీ చూసి చూడనట్టు ఏమి పట్టనట్టుగా వివరిస్తున్నారు ఇకనైనా ఈ యొక్క రోడ్డు కనీసం నాలుగు కిలోమీటర్లు ఉంటుంది కావున బిటి రోడ్డు వేయాలని ఇరు మండలాల ప్రజలు కోరుచున్నారు

## అంబాజీపేట ప్రీమియర్ లీగ్. ఎస్ ఎస్ సూపర్ కింగ్ విజయం

**చిన్న శంకరంపేట అక్టోబర్ 1, ( సమయజ్యోతి ప్రతినిధి )**

చిన్న శంకరంపేట్ మండలంలోని అంబాజీపేట గ్రామంలో (%ూ్యా.ా%) క్రికెట్ టోర్నమెంట్ అంబాజీపేట ప్రీమియర్ లీగ్ ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ పోటీలో ఐదు జట్లు తలపడగా ఫైనల్ చేరిన రెండు జట్టులు బుధవారం నాడు రెండు జట్లు పోటీ పడగా ఎస్.ఎస్. సూపర్ కింగ్ జట్టు విజయం సాధించగా గెలుపొందిన జట్టుకు ట్రోఫీ తో పాటు పదివేల నగదును సాన వెంకటేష్ అందజేశారు వెంకటేష్ అందజేశారు. అనంతరం ఆర్గనైజింగ్ టీం తరపున సాన వెంకటేష్ గారిని సన్మానించారు.



## ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దోమ సమయజ్యోతి ప్రతినిధి అక్టోబర్ 1**

దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ వేడుకనీ పురస్కరించుకుని గ్రామ ప్రజలు మరియు స్వయం సేవకులు, పాల్గొన్నారు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంస్థ శతాబ్ది ఉత్సవాన్ని నిర్మించారు



## గవ్వల పల్లి లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు

**చిన్న శంకరంపేట అక్టోబర్ 1,( సమయజ్యోతి ప్రతినిధి)**

చిన్న శంకరంపేట మండలంలోని గవ్వలపల్లి గజగట్లపల్లి టీమాందాపూర్ ఖాజాపూర్ తదితర గ్రామాలలో బుధవారం నాడు సద్దుల బతుకమ్మ పండుగా ను ఘనంగా నిర్వహించారు. రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద నుంచి మహిళలు బతకమాడారు అనంతరం బతుకమ్మలను కట్టపై గౌరీ పూజలు నిర్వహించి బతుకమ్మలను స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు.





## 3న ఎపి కేబినేట్ భేటీ మోడీ పర్యటన, అమరావతిపైచర్చ

**అమరావతి,అక్టోబర్1(సమయజ్యోతి):**

ఏపీ కేబినెట్అక్టోబర్ 3వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమవ్వనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఏపీ పర్యటన, జీఎస్టీ సహా పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం జీఎస్టీపై కర్నూలులో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించి మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీలో నిర్వహించ నున్న జీఎస్టీ కార్యక్రమాలకు సంబంధించి కేబినెట్ సమావేశంలో మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి కేబినెట్ చర్చించనుంది. కొత్త జిల్లాల ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఇటీవల పలువురు ఎమ్మెల్యేల వ్యాఖ్యలు దుమారం రేపిన నేపథ్యంలో వాటిపై, అలాగే సోషల్ మీడియా ప్రచారంపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేసే అవకాశం ఉందని సమాచారం.

## కరూర్ ఘటనతో విజయ్ తీవ్ర మనస్థాపం

### రాష్ట్ర పర్యటనలు రద్దు చేసుకున్నట్లు వెల్లడి

**చెన్నై,అక్టోబర్1(సమయజ్యోతి):**

తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత, స్టార్ యాక్టర్ విజయ్ నిర్వహించిన ర్యాలీ విషాదకరంగా ముగిసింది. కరూర్ లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇది ఆ రాష్ట్రంలో రాజకీయంగా విమర్శలు ప్రతివిమర్శలకు కారణమైంది. అధికార డీఎంకే పార్టీ మాట్లాడుతూ.. విజయ్ పోలీసుల నిబంధనలు, నియమాలను ఉల్లంఘించినట్లు ఆరోపించింది. ఈ వ్యవహారంలో డీఎంకే కుట్ర ఉందని విజయ్ పార్టీ ఆరోపించింది. స్వతంత్ర సంస్థ లేదా సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈ విషాదకర ఘటన తర్వాత విజయ్ తన రాష్ట్ర వ్యాప్త పర్యటన

రద్దు చేసుకున్నారు. తొక్కిసలాట తర్వాత విజయ్ ర్యాలీలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ర్యాలీని కొన్ని రోజుల వరకు రద్దు చేయాలని టీవీకే భావించినట్లు తెలుస్తోంది. రెండు వారాల పాటు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

### చితాభస్మం కలిపేందుకు వెళుతున్న వారు దుర్మరణం

**లక్నో,అక్టోబర్1(సమయజ్యోతి):**

పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం మేరకు.. ముజఫర్‌నగర్‌లోని టిటావి ప్రాంతంలోని పానిపట్–ఖాతిమా రహదారిపై ఉన్న ధాబా వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబం కర్నాల్ నుంచి హరిద్వార్‌కు వెళుతోంది. చితాభస్మ నిమజ్జనం కోసం హరిద్వార్‌కు వెళుతున్న హర్యానా కర్నాల్ జిల్లాలోని ఫరీద్‌పూర్‌కు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ముజఫర్‌నగర్‌లోని పానిపట్–ఖాతిమా హైవేలోని బాగ్రా బైపాస్‌లోని ధాబా వద్ద ఆపి ఉంచిన ట్రక్కును కారు వెనుకకు ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబ పెద్ద ఇటీవల మరణించడంతో.. అతని కొడుకుతో పాటు ఇతర కుటుంబీకులు చితాభస్మాన్ని హరిద్వార్‌లోని గంగానదిలో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కారు ప్రమాదానికి గురైంది. గాయాలతో ఓ వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## కలెక్టర్ హరితను ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హరితను బుధవారము తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, కోశాధికారులు అందె దేవేందర్, సయ్యద్ కలీం లతో పాటు జర్నలిస్టులు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల అంశాల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో బుధవారము హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు, సూచనలు అందిస్తారని, ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత పాల్గొన్నారు.




## దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**



దసరా పండుగ శుభ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు చెడుపై మంచి దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నామని చెడు ఎంత దుర్మార్గమైనదైనా ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని ఆయన తెలిపారు ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో పండగ నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రజలను కోరారు

## శబరిమాత పూజ తవేరలు విరాళంగా అందించిన ఆర్మీ జవాన్ గొల్లనాగు విలాస్

**సమయజ్యోతి న్యూస్ అక్టోబర్ 01 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామంలో శబరి మాత ఆలయంలో పూజలు చేసి యంత్రం విరాళంగా అందించిన ఆర్మీ జవాన్ గొల్లనాగు విలాస్ శరన్నవరాత్రుల్లో భాగంగా బుధ వారం నాడు దుర్గాదేవి నిమజ్జనం సందర్భంగా శబరిమత ఆలయంకు పూజ తవేరలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది అలాగే ఆలయ కాంపౌండ్ వాళ్ళు గేటు కూడా వితరణ చేయడం జరిగింది అలాగే గ్రామంలోని ఆర్మీ జవాన్లందరూ కలిసి శబరిమత ఆలయంలో బాత్రూంలో కట్టించడం జరిగింది నల్ల పైపులు ట్యాంక్ కూడా ఆర్మీ జవానులు అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గొల్ల నాగు విలాస్ ను అభినందించారు



# మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా.. 444 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**



నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వసలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం అప్పుల కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడానికి ఎంతో ప్రయత్నం చేస్తుందని, బుధవారం కళ్యాణ లక్ష్మి 95 మంది లబ్ధిదారులకు 95 లక్షల 11,020 రూపాయలను పంపిణీ చేస్తున్నామని, షాదీ ముబారక్ 349 లబ్ధిదారులకు 3 కోట్ల 49 లక్షల 40వేల 484 రూపాయలు అందించామని, మొత్తం లబ్ధిదారులకు 4 కోట్ల 44 లక్షల 51504 రూపాయలు అందించాం. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న పథకాలన్నీ అమలు చేస్తున్నామని, 500 కు సిలిండర్ 200 యూనిట్ల విద్యుత్ ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంద్రమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉద్యోగాలు, సన్న బియ్యం పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, మూడ చైర్మన్ కేశ వేణ, గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను కలిసిన గ్రూప్-1 ర్యాంకర్.. నియమిత డిప్యూటీ కలెక్టర్ ఇళ్లందుల రాకేష్

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 01.**



నిర్మల్ జిల్లాకు ఇటీవల గ్రూప్-1 నియామకాలలో భాగంగా డిప్యూటీ కలెక్టర్‌గా నియమించబడిన ఇళ్లందుల రాకేష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాకేష్ అదనపు కలెక్టర్‌కు పూలమొక్కను అందజేయగా, అదనపు కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన రాకేష్ ప్రజా సేవలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## అమరచింతలో బతుకమ్మ సంబరాలు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలోని దశమికట్ట వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలను బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ ఎంపీటిసి మెర్వ రాజు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రంగు,రంగు పూలతో బతుకమ్మ ను తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బొడ్డెమ్మలు వేస్తూ చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా అంటూ పాటలు పాడుతూ కోలాటాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని ఆంటీనవి. ఈ కార్యక్రమంలో మహిళలు మెర్వ సుమశ్రీ,క్యామ జ్యోతి, కొల్లంపల్లి అనురాధ, తోకలి భాగ్యమ్మ, పార్వతమ్మ, సునిత,బిజెపి పార్టీ సినియర్ నాయకులు క్యామ భాస్కర్, రాకేష్ శెట్టి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అమరచింత మండల ప్రజలకు విజయ దశమి, దసరా పండుగ శుభాకాంక్షలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**



అమరచింత మండల ప్రజలకు విజయదశమి, దసరా పండుగ శుభాకాంక్షలును అమరచింత పట్టు చీరల వ్యాపారి సినీ నిర్మాత మహంకాళి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా అయన సమయ జ్యోతి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ ఏడాది పాడిపంటలు బాగా పండి రైతులు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విజయదశమి దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన అన్నారు.

## డివిజన్ అభివృద్ధికి నిరంతర కృషి కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తూనే ఉంటానని కార్పొరేటర్ పుష్పానగేష్ అన్నారు హైదరాబాద్ నగర జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్వి కర్ణన్ న్ను బుధవారం కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసినట్లు కార్పొరేటర్ పుష్పానగేష్ తెలిపారు డివిజన్లోని శ్రీసాయి నగర్ కాలనీ థీమ్ పార్క్ లో టాయిలెట్స్ కమ్యూనిటీ హాల్ కొరకు 25.00 లక్షలు కాకతీయ నగర్ కాలనీ లో సీసీ రోడ్ కొరకు 44.00 లక్షలు మయూరి నగర్ లో రోడ్ నంబర్ 1,2 సీసీ రోడ్ కొరకు 30.20 లక్షలు అశోక్ నగర్ వినాయక ఆలయం చుట్టూ ప్రక్కల సీసీ రోడ్ కొరకు 34.00 లక్షలు మొత్తం 1.33 కోట్ల నిధుల మంజూరు కొరకు కమీషనర్ కు వినతిపత్రం ఇచ్చినట్లు రామచంద్రపురం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు కార్పొరేటర్ కొరిక మేరకు వెంటనే నిధులు మంజూరు చేసి సమస్యలు పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు డివిజన్ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్న తనకు డివిజన్ ప్రజల సహకారమే కారణమని అన్నారు ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు




## ఘాన్ పూర్ గ్రామంలో దుర్గామాతను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ అక్టోబర్ 01 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండలంలోని ఘాన్ పూర్ గ్రామంలో నిర్వహించిన దుర్గామాత యజ్ఞ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పల్సి తాండ సోను మాత తో కలిసి పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి మహిళలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం యువతిలు చేసిన సాంస్కృతిక నృత్యాలను వీక్షించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే ను యువతిలు సన్మానించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్పీగా ఎంపికైన ఎస్ఐ మహేంద్రను అభినందించిన డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 01.

డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు బుధవారం బాసర్ మండలం కిర్గుల్ (బీ) గ్రామానికి చెందిన ఎస్ఐ మహేంద్రను, ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించి డీఎస్పీగా నియమించబడినందుకు సత్కరించారు. ఆయనకు షాల్ వేయించి, పూల్‌చెక్క వృక్షం అందజేశారు.శ్రీహరి రావు, పోలీస్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ డీఎస్పీగా ఎంపిక కావడం ప్రశంసనీయమని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సోమా భీం రెడ్డి, స్థానిక నాయకులు హాజరయ్యారు.



# ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన మహమ్మద్ అలీ షబ్బీర్

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్

మాతృవియోగం పొందిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని, ఆయన నివాసంలో బుధవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కలిసి పరామర్శించారు. భూపతి రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు



# నేత్రపర్వంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారము సద్దుల బతుకమ్మ వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. ఊరంతా పండుగ వాతావరణం మధ్య మహిళలు, తీరొక్క పూలతో బతుకమ్మలను తయారుచేసి, సామూహికంగా బతుకమ్మ పండుగ జరిపారు. గౌరమ్మలను బతుకమ్మలను స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.





# జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విజయదశమి (దసరా) సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎం.హరిత ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# గ్రూప్ వన్ ర్యాంకర్ ఎం.డీ తహేరా బేగంకు ఎంపీడీవో ఉద్యోగం

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండలం కల్లెడి వాస్తవ్యురాలు గ్రూప్ వన్ ర్యాంకర్ ఎం.డీ తహేరా బేగం, ఎంపీడీవో ఉద్యోగాన్ని సాధించారు. ఆమె, సలీం,షహజ బేగం దంపతుల కుమార్తె. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గ్రూప్ వన్ లో విజయం సాధించినట్లుగా తహేరా తెలిపారు. 2024లో గ్రూప్- 4 పరీక్షల్లో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ గ ఉద్యోగం సాధించారు.



# ఆలయ చైర్మన్ కు సన్మానం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివ కేశవ ఆలయాల చైర్మన్ మిడిదొడ్డి శరయ్యతో పాటు కోశాధికారి అగుల్ల రాజేశం, కమిటీ ప్రతినిధులను, రిటైర్డ్ ఉపాధ్యాయులు వడ్లకొండ చంద్రం శాలువాల తో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి, వైశ్య సంఘం అధ్యక్షులు కూర బిక్షపతి పాల్గొన్నారు.



# రుద్ర సహిత చండీ హెూమం..

## పాల్గొన్న బండి సంజయ్ కుమార్ దంపతులు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

శ్రీ దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా మహర్నవమి పురస్కరించుకుని బుధవారం ఉదయం కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దంపతులు, రుద్ర సహిత చండీ హెూమం లో పాల్గొని, పూర్ణాహుతి సమర్పించారు. ఆ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పాల్గొన్నారు.



# అమ్మవారికి పల్లకి సేవలు..

## పాల్గొన్న బండి సంజయ్ కుమార్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి దేవాలయం నుండి అమ్మవారికి పల్లకి సేవలు నిర్వహించగా, కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, నాయకులు బాధ నరేష్, మర్యాదపూర్వకంగా బండి సంజయ్ కుమార్ ను కలిశారు.



# రతన్ సింగ్ కు ఏఎస్ఐ గా పదోన్నతిని కల్పించిన సిపి సాయి చైతన్య

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న రతన్ సింగ్ కు ఏఎస్ఐ గా పదోన్నతిని కల్పిస్తూ బుధవారము నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో సాయి చైతన్య, నక్షత్రాన్ని అందజేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా రతన్ సింగ్, సిపికి పూల మొక్కను అందజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు

## జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ

## ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు









**హైదరాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

తొమ్మిది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నిస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# ఆయుధ పూజకు ప్రాధాన్యం

## వాహన పూజలకూ ప్రత్యేకత

**హైదరాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .

# బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

## వేడుకగా అక్షరాభ్యాసాలు

**నిర్మల్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకంతో సోమవార్ం భారీగా తరలివచ్చారు. ఆరోజు అక్షరాభ్యాసాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టారు.

# 3నఅలయ్ బలయ్ కార్యక్రమం

## ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం

**హైదరాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**



దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయ లక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్య క్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృ తిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందిం చారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.

# సిఎస్‌తో డిజిపి మర్యాదపూర్వక భేటీ

**హైదరాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

నూతనంగా డిజిపిగా శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావును మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా, ఇంటలిజెన్స్ విభాగం అడిషనల్ డీ.జీ గా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కూడా సి.ఎస్ రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు.



# రైలు ఎక్కబోతూ ప్రమాదానికి గురైన ఎఎస్ఐ చికిత్స పొందుతూ మృతి

**వికారాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

రైలు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారిపడి ఏఎస్సై మృతిచెందారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. వికారాబాద్ రైల్వే ఎస్‌హెచ్‌వో హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని చించోలి తాలూకా మర్పల్లికి చెందిన మారుతి (49) కలబురగి జిల్లా జేడీ హల్లి పీఎస్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి విధులకు వెళ్లేందుకు తాండూరు రైల్వేస్టేషన్‌లో రాత్రి 11 గంటల సమయంలో యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కేందుకు యత్నించారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారి రైలు కింద పడ్డారు. రెండు కాళ్లు విరిగిపోవడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. రైల్వే సిబ్బంది శ్రీను, నదీమ్ ఆయన్ను వెంటనే తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు కలబురగిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రైల్వే ఎస్‌హెచ్‌వో తెలిపారు.

# లిక్కర్ లోడ్‌తో వెళుతున్న డీసిఎంకు ప్రమాదం

## షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

## బాటిళ్లు ఎత్తుకెళ్లిన జనం

**హైదరాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

హైదరాబాద్ రామంతపూర్‌లో లిక్కర్ లోడ్‌తో వెళుతున్న డిసిఎం విద్యుత్ ప్రమాదానికి గురయ్యింది. డ్రైవర్ అప్రమత్తతో ప్రమాద తప్పింది. సకాలంలో మంటలను ఆర్పారు. అయితే కొందరు చెల్లాచెదురుగా పడివున్న బాటిళ్లను ఎత్తుకెళ్లారు. లిక్కర్ లోడ్ డీసీఎంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్న ఘటన చోటు చేసుకుంది. కరెంట్ వైర్లు కిందికి ఉండటం వల్ల డీసీఎం షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు మంటలు వ్యాపించడాన్ని గమనించి వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో మంటల ప్రభావంతో డీసీఎంలో ఉన్న లిక్కర్ బాటిల్స్ కొంతవరకు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉంటే.. మంటల వల్ల రోడ్డు మీద కొన్ని మద్యం సీసాలు పడ్డాయి. ఇది చూసిన పబ్లిక్ అందిన కాడికల్లా రోడ్డు మీద పడ్డ సీసాలను సేకరించారు. పలువురు స్థానికులు ఆ సీసాలను ఎత్తుకెళ్లారు.

# తెలంగాణకు నాలుగు విద్యాలయాలు

## కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు తోడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్), ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లా – జగిత్యాల రూరల్ మండలం చెల్గల, వనపర్తి జిల్లా – నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ నాలుగు విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లో.. నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకం కానున్నాయని కిషన్ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.గత రెండేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నాణ్యమైన సెకండరీ విద్యను అందించేందుకు రూ.400 కోట్లతో 832 పీఎం–శ్రీ స్కూల్స్‌ను మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా పీఎం శ్రీ స్కూల్స్ కోసం ఎక్కువ కేటాయింపులు అందుకున్న రాష్ట్రం తెలంగాణనే కావడం విశేషమన్నారు. సమగ్రశిక్షా అభియాన్ కింద గత రెండేళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.2వేల కోట్లు కేటాయించిందని వివరించారు. దాదాపు రూ.వెయ్యి కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

# సొంతూళ్లకు బయలుదేరిన నగరప్రజలు

## ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ

**హైదరాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. ప్రస్తుతం బస్‌స్టాండ్‌లు అన్ని జనాలతో కిక్కిరిసిపోయాయి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. దసరాకి ప్రత్యేకంగా 7754 బస్సులను ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసింది. జేబీఎస్, ఎంజీబీఎస్‌తో పాటు ఆరంఘర్, ఎల్బీ నగర్, ఉప్పల్ వంటి రద్దీ ప్రాంతాల్లో తాత్కాలిక బస్ స్టాండ్‌లను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. గతంలో పండగలకు జనాలు ఆర్టీసీ బస్సులలో కిక్కిరిసిన రద్దీతో వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు పండగలకు అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేయడంతో.. ప్రయాణికులు ప్రశాంతంగా జర్నీ చేస్తున్నారు. బస్సులు చాలా ఉండడంతో చాల మంది ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక 2013 జీవో ప్రకారమే పండగలకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నామని ఆర్టీసీ అధికారులు చెప్పారు.

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు నేటితో ముగియనున్న శరన్నవరాత్రులు

**విజయవాడ,అక్టోబర్1(సమయజ్యోతి):**

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింప జేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని



త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, శక్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి. శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన

**విశాఖపట్టణం,అక్టోబర్1(సమయజ్యోతి):**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం

### -ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం-ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ

### -సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం-దత్తి గ్రామంలో పెన్షన్లు పంపిణీ సభలో సిఎం చంద్రబాబు










**విజయనగరం,అక్టోబర్1(సమయజ్యోతి):**

ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు.

# నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

### పుష్కరిణిలో చక్రస్నాన తీర్థం

### ఏర్పాట్లను పరిశీలించిన ఇవో తదితరులు

**తిరుమల,అక్టోబర్1(సమయజ్యోతి):**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ గురువారం జరుగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు. చక్రస్నానం రోజున రోజంతా పవిత్ర ఘడియలు ఉంటాయని భక్తులు ఎప్పుడైనా పుష్కరిణిలో పవిత్ర స్నానం ఆచరించవచ్చని ఈవో విజ్ఞప్తి చేశారు. పుష్కరిణి ప్రాంతంలో నిర్దేశిరచిన గేట్ల ద్వారా ప్రవేశించాలని, భక్తులు సంయమనం పాటించి టిటిడికి సహకరించాలన్నారు. టిటిడి సూచించిన నిబంధనల మేరకు గ్యాలరీలలోని భక్తులు దశలవారీగా పుష్కరిణిలోకి ప్రవేశించేలని కోరారు. చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్,÷ర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి సిఈ టి.వి. సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు

### మహిషాసురమర్ధిని అలంకారంలో దుర్గమ్మ

**విజయవాడ,అక్టోబర్1(సమయజ్యోతి):**

ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజున దుర్గమ్మ మహిషాసురమర్ధినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు, భవానీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి అష్టభుజాలతో దుష్టుడైన మహిషాసురుడిని సంహరించింది ఈ రూపంలోనే. నవదుర్గల్లో అత్యుగ్రరూపమని పండితులు చెప్పారు. జగన్మాత లేతరంగు దుస్తుల్లో సింహ వాహనాన్ని అధిష్టించి, ఆయుధాలను ధరించి మహాశక్తిగా భక్తులను అనుగ్రహిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆశ్వయుజ శుద్ధనవమి తిథిని మహర్నవమిగా పిలుస్తుంటారు. ఎనిమిది రోజుల యుద్ధం అనంతరం దుర్గమ్మ నవమి రోజున మహిషాసురుడిని సంహకరించి.. లోకాలకు ఆనందాన్ని చేకూర్చింది.అమ్మవారి అవతారాలన్నింటిలోనూ దుష్టశిక్షణ చేసినా మహిషాసురమిర్ధిని అత్యంత ఉగ్రంగా ఉంటుంది. దేవతలు చేసిన చిద్యాగకుండం నుంచి వెలుగుముద్దగా ఆవిర్భవించి.. సకల దేవతల అంశలను గ్రహించి, వారిచ్చిన ఆయుధాలతో దున్నపోతు మనస్తత్వం మూర్తీభవించిన మహిషాసుడిని సంహరించింది. సింహవాహనంపై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం తదితర ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదు భక్తుల నమ్మకం. మహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు బారులు తీరారు.



# గోదావరికి మరోమారు వరదపోటు

**రాజమహేంద్రవరం,అక్టోబర్1(సమయజ్యోతి):**

గోదావరికి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. అఖండ గోదావరి తీరం వరద గుప్పిట్లో ఉంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 13.6 అడుగులకు చేరింది. దీంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. 12.61లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మహారాష్ట్ర, తెలంగాణతో పాటు దండకారణ్యం, పరిసర ప్రాంతాల్లోని ఉప నదులన్నీ ఉప్పొంగి ప్రవహించడంతో ఆ వరదనీరు గోదావరిలోకి చేరుతోంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని లంకగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

# ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

## -గతానికి బిన్నంగా యధాతథంగా రెపోరేటు
## -జిఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు
## -ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి

**ముంబయి,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యథాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరుసగా రెండోసారి రెపోరేట్‌ను 5.5 శాతం వద్దే కొనసాగించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. కాగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని తెలిపింది. దాంతో కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని పేర్కొన్న సంగతి తెలిసిందే. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ, ఇతర సంస్కరణలు దేశ ఆర్థికవృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్బీఐ సవరించిందన్నారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుంకాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందన్నారు. దేశంలోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవసరమన్నారు. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన రేటును ఏర్పాటు చేయాలని సూచించింది..అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యంలో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది.

# బెంగాల్‌లో దసరా ఉత్సవాలు

## అనుకూలంగా మలచుకున్న బ్రిటీషర్లు

**కోల్‌కతా,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

బ్రిటిషర్లు దసరా ఉత్సవాలకు ప్రోత్సాహం ఇచ్చినట్లే ఇచ్చి దానిని తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. రాబర్ట్ క్లైవ్ సారథ్యంలోని ఈస్టిండియా కంపెనీ సేన 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి బెంగాల్‌పై పట్టు సంపాదించింది. భారత్‌లో తొలి విజయానికి ప్రతీకగా దుర్గామాతకు పూజచేసి విజయోత్సవం జరుపుకున్న ఈ ఉత్సవాలు క్రమంగా జాతీయో ద్యమానికి ఊతమయ్యాయి. అంతకుముందు ఇళ్లకే పరిమితమైన ఈ దసరా నవరాత్రులు క్రమంగా సామాజిక రూపం దాల్చటం కీలక పరిణామం. ఈస్టిండియా రాకతో బెంగాల్‌లో కీలకభూమిక పోషించిన జమీందార్లు, సంపన్నులు తమ ఆధిపత్యాన్ని, ప్రభుత్వంలో పట్టును, దర్పాన్ని చాటడానికి ఈ ఉత్సవాలను వేదికలుగా చేసుకున్నారు. తమ అధికారానికి కూడా ఈ ఉత్సవాలు దోహదం చేస్తుండటంతో ఈస్టిండియా కంపెనీ అధికారులూ ప్రోత్సహించారు. గవర్నర్ జనరల్ లార్డ్ వెస్లీ కాళీమాతకు గౌరవ ప్రదంగా తొమ్మిది తుపాకుల శాల్యూట్‌ను ప్రవేశపెట్టారు. అలా జమీందార్ల పర్యవేక్షణలో సాగిన దుర్గాపూజ జాతీయోద్యమం ప్రభావంతో సామాన్య ప్రజల ఉద్యమంగా మారింది. 1919లో జమీందార్లకు సంబంధం లేకుండా సామాన్య ప్రజానీకం దుర్గాపూజ నిర్వహించింది. దీన్ని బరోయారి (12 మందితో చేసిన) పూజ అంటారు. బాగ్‌బజార్‌లో సర్వజనపూజ మొదలైంది. వీటిలో క్రమంగా జాతీయోద్యమ నాయకులు, విప్లవనాయకులు కూడా ప్రవేశించారు. 1930లో కోల్‌కతా మేయర్‌గా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్వజన పూజను ముందుండి నడిపించారు. జాతీయోద్యమ ప్రచారానికి, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహానికి ఈ ఉత్సవాలు వేదికగా మారాయి.

# కరూర్ ఘటనతో విజయ్ తీవ్ర మనస్థాపం

## రాష్ట్ర పర్యటనలు రద్దు చేసుకున్నట్లు వెల్లడి

**చెన్నై,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత, స్టార్ యాక్టర్ విజయ్ నిర్వహించిన ర్యాలీ విషాదకరంగా ముగిసింది. కరూర్ లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇది ఆ రాష్ట్రంలో రాజకీయంగా విమర్శలు ప్రతివిమర్శలకు కారణమైంది. అధికార డీఎంకే పార్టీ మాట్లాడుతూ.. విజయ్ పోలీసుల నిబంధనలు, నియమాలను ఉల్లంఘించినట్లు ఆరోపించింది. ఈ వ్యవహారంలో డీఎంకే కుట్ర ఉందని విజయ్ పార్టీ ఆరోపించింది. స్వతంత్ర సంస్థ లేదా సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది.ఈ విషాదకర ఘటన తర్వాత విజయ్ తన రాష్ట్ర వ్యాప్త పర్యటన రద్దు చేసుకున్నారు. తొక్కిసలాట తర్వాత విజయ్ ర్యాలీలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ర్యాలీని కొన్ని రోజుల వరకు రద్దు చేయాలని టీవీకే భావించినట్లు తెలుస్తోంది. రెండు వారాల పాటు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది.

# గాజాలో దయనీయ పరిస్థితులు

## ఆహారం కోసం వెళితే లైంగిక దాడులు

**గాజా,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

ఇజ్రాయెల్-హమాస్మధ్య నలిగిపోతున్న గాజా ప్రజలు అత్యంత దయనీయపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. నిలువనీడ లేక తినడానికి తిండి దొరక్క మానవతా సహాయంపై ఆధారపడి బతుకీడ్చుతున్నారు. తమ పిల్లలకింత తిండిపెట్టాలని ఆరాటపడుతూ ఏదైనా ఉపాధి దొరుకుతుందేమోనని చూసే మహిళలకు మాత్రం దారుణ పరిస్థితులు ఎదురవుతున్నాయి. వారు లైంగిక దోపిడీకి గురవుతున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. యుద్ధ పరిస్థితుల్లో ఆహారం కోసం నానా అగచాట్లుపడాల్సి వస్తోంది. ఇదే అదనుగా కొందరు మహిళలను లొంగదీసుకుంటున్నారని తెలుస్తోంది. ఉపాధి పేరుతో తీసుకుని వెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలా ఆరుగురు మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆహారం, డబ్బు, ఉపాధి పేరిట వారు తమను లొంగదీ సుకున్నారని చెప్పారు. కొంతమంది పెళ్లిపేరిట మాయమాటలు చెప్పారన్నారు. కల్లోలిత ప్రాంతాల్లో మహిళలు ఇలాంటి దుర్భరపరిస్థితులు ఎదుర్కోవడం కొత్తేంకాదని మానవతా సహాయం అందించే బృందాలు, మానవహక్కుల కార్యకర్తలు పేర్కొన్నారు. ఇలాంటి మానవతా సంక్షోభాలు ప్రజలను దుర్భలంగా మారుస్తాయని, వాటి పర్యవసానాల్లో లైంగిక హింస పెరగడం ఒకటని హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రతినిధి ఆందోళన వ్యక్తంచేశారు. ఇక గాజా మహిళలు, బాలికల దయనీయ పరిస్థితిని వెల్లడించడానికి మాటలు కూడా రావడంలేదని విచారం వ్యక్తంచేశారు. సహాయం పొందేందుకు లైంగిక దోపిడీ గురైన మహిళలకు తాము చికిత్స అందించినట్లు పాలస్తీనాకు చెందిన సైకాలజిస్టులు వెల్లడించారు. వారిలో కొందరు గర్భం దాల్చారని చెప్పారు. ఇలాంటి ఘటనల గురించి తమకు తెలుసని ఐరాస సంస్థలలో కలిసి పనిచేస్తోన్న మానవ హక్కుల సంస్థలు అంగీకరించడం గమనార్హం.

# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

## చితాభస్మం కలిపేందుకు వెళుతున్న వారు దుర్మరణం

**లక్నో,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం మేరకు.. ముజఫర్‌నగర్‌లోని టిటావి ప్రాంతంలోని పానిపట్-ఖాతిమా రహదారిపై ఉన్న ధాబా వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబం కర్నాల్ నుంచి హరిద్వార్‌కు వెళుతోంది. చితాభస్మ నిమజ్జనం కోసం హరిద్వార్‌కు వెళుతున్న హర్యానా కర్నాల్ జిల్లాలోని ఫరీద్‌పూర్‌కు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ముజఫర్‌నగర్‌లోని పానిపట్-ఖాతిమా హైవేలోని బాగ్రా బైపాస్‌లోని ధాబా వద్ద ఆపి ఉంచిన ట్రక్కును కారు వెనుకకు ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబ పెద్ద ఇటీవల మరణించడంతో.. అతని కొడుకుతో పాటు ఇతర కుటుంబీకులు చితాభస్మాన్ని హరిద్వార్‌లోని గంగానదిలో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కారు ప్రమాదానికి గురైంది. గాయాలతో ఓ వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ వ్యవహారం

## మరోమారు కాలేజీల బంద్‌కు యాజమాన్యాల యత్నం

**హైదరాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే విద్యా సంస్థలు బంద్‌పై కాలేజీ యాజమాన్యాలు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. ఇటీవల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు కాలేజీల యాజమాన్యాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బంద్ విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలలో కాలేజీల యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా వరకు పెండింగ్‌లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అయితే డిప్యూటీ సీఎం ప్రకటన చేసి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా బిల్లులను విడుదల చేయలేదు. పెండింగ్ బకాయిలు ప్రస్తుతం ఇచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలకు స్పష్టం చేసినట్టు సమాచారం. దాంతో భవిష్యత్ కార్యాచరణకు ప్రైవేట్ ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు సిద్ధం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరిగింది. కాలేజీలు బంద్ చేయాలనే మెజారిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారంట. దసరా తర్వాత విద్యా సంస్థలు తెరవొద్దనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నాయని తెలుస్తోంది. యాజమాన్య సంఘాలు తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్న తెలుస్తోంది.

# నేడు మద్యం, మాంసం దుకాణాల బంద్

## ఒకరోజు ముందే మద్యం దుకాణాల ముందు క్యూ

**హైదరాబాద్,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగగాంధీ జయంతి రోజే వచ్చింది. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే ఈ సమస్యకు ముందే మేల్కొన్న జనం బుధవారమే మద్యం షాపుల ముందు బారులు తీరారు. 2న హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. మంగళవారం ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. బుధవారం రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు.

# శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్ దంపతులు

**పరిగి (సమయజ్యోతి, ప్రతినిధి) అక్టోబర్ 01**

పరిగి పట్టణంలోని బహార్ పేట్ హనుమాన్ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి - ఉమారెడ్డి దంపతులు స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే టీఆర్ఆర్ ఆకాంక్షించారు.



# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

## పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 1(సమయజ్యోతి):**

పాక్ ఆక్రమిత కశ్మీర్ లో జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. పాక్ బలగాలు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మరో ఇద్దరు చనిపోయారు. దీంతో పదిమంది మృత్యువాతపడ్డారు. దీంతో ప్రభుత్వంపై ఆందోళనకారులు విరుచుకు పడ్డారు. పాక్ తీరును ఎండగట్టారు. బాఘ్, ముజఫరాబాద్, మిర్‌పుర్ ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ షటర్-డౌన్.. వీల్-జామ్ పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి.

# ఘనంగా బిఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబ్లీ

**వరంగల్ జిల్లా ( సమయజ్యోతి)అక్టోబర్ 1**



బిఎస్ఎన్ఎల్ తన 25 సంవత్సరాల ప్రస్థానంలో ఒక గొప్ప మైలురాయిని 2025 అక్టోబర్ 1న జరుపుకుంది. రెండు దశాబ్దాలకుపైగా సేవ, ఆవిష్కరణలు, జాతికి కట్టుబాటు వంటి విశిష్టతలతో నిండిన ఈ ప్రయాణాన్ని ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉద్యోగులు భాగస్వాములు కలిసి ఘనంగా జరుపుకున్నారు. వేడుక ముఖ్యాంశాలు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చే ప్రారంభోత్సవం: 2025 సెప్టెంబర్ 27న ప్రధానమంత్రి మోదీ 'మేక్ ఇన్ ఇండియా %-% ఆత్మనిర్భర్ భారత్' అభియానం లో భాగంగా దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ నెట్‌వర్క్‌ను ప్రారంభించారు. ఒక లక్ష బిఎస్ఎన్ఎల్ 4జీ టవర్స్‌ను దేశానికి అంకితం చేస్తూ భారత టెలికాం మౌలిక వసతుల్లో బీఎస్ఎన్ఎల్ కీలక పాత్రను మరోసారి రుజువు చేశారు. బిఎస్ఎన్ఎల్ సేవల ప్రదర్శన: వేడుకలో బీఎస్ఎన్ఎల్ ఆధునిక సేవలు %-% 4జి/5జి, ఎంపీల్స్ వీపీన్,ఫంత్ ,ఇ %దీ% లీస్డ్ సర్క్యూయిస్,మొబైల్ సర్వీసులు %-% ప్రదర్శించబడ్డాయి. స్వాతంత్ర్యదినోత్సవ ఫ్రీడమ్ ఆఫర్ లో భాగంగా, వరంగల్ ఓ ఏ లో ఆగస్టు మరియు సెప్టెంబర్'25 లో కేవలం రూ.1/- సిమ్ ఆఫర్ ద్వారా 20,000 కొత్త మొబైల్ కస్టమర్లు బీఎస్ఎన్ఎల్ కుటుంబంలో చేరారు.సామాజిక బాధ్యత: సమాజ సేవలో సేనల్ ఇచ్చే ప్రాధాన్యతలో భాగంగా రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో 30 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పర్యావరణ కృషి: ఉద్యోగులు మొక్కలు నాటడంలో పాల్గొని పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు పాత్ర పోషించారు.బైక్ ర్యాలీ: బిఎస్ఎన్ఎల్ భవన్ నుండి పోతన టెలిఫోన్ భవన్, కేటీబీ హన్మకొండ వరకు 100 మందికిపైగా ఉద్యోగులు పాల్గొన్న బైక్ ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. ఇది బీఎస్ఎన్ఎల్ స్తానం పై ఉద్యోగుల గర్వాన్ని ప్రతిబింబించింది.కేక్ కటింగ్ వేడుక:వేడుకలు బిఎస్ఎన్ఎల్ భవన్‌లో కేక్ కటింగ్ కార్యక్రమంతో ప్రారంభమై ఉద్యోగులందరూ ఆనందంగా ఈ విజయోత్సవాన్ని పంచుకున్నారు.ఘనమైన వేడుకను ఎం.కిషన్ (డీజీఎమ్, వరంగల్) నాయకత్వంలో అధికారుల సహకారంతో వెంకటేశ్వర్లు, ఇఫ,ఎన్. వసంత్ కుమార్, ఏ జి యం (అడ్మిన్),జి. హరి సింగ్, ఏ జి యం శేషు శ్రీనివాస్ బాలూ, యం టీ ఇతరులు విజయవంతంగా నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్స్, నాన్ ఎగ్జిక్యూటివ్స్ , చానల్ భాగస్వాములు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మరియు సంఘ ప్రతినిధుల సమిష్టి సహకారంతో ఈ విజయవంతమైన సిల్వర్ జూబ్లీ నిర్వహించబడింది.25 ఏళ్ల విశిష్టతను స్మరించుకుంటూ, మరెన్నో విజయాలు, వృద్ధి, ఆవిష్కరణలతో ముందుకు సాగుదాం.



# బిగేక్స్ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

**నెక్కొండ (సమయజ్యోతి) అక్టోబర్ 01**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బూరుగు మల్ల గ్రామ రైతు బొబ్బల లింగారెడ్డి అను రైతు తనకు ఉండబడిన 10 ఎకరాల వ్యవసాయ భూమిలో నాలుగు ఎకరాలు టాటా ప్రోడక్ట్ బిగేక్స్ ఎనిమిది ప్యాకెట్ పత్తి వేయడం జరిగినది. వివిధ గ్రామాల రైతులతో బిగెక్స్ పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది,ఈ పంటను గురించి కంపెనీ వరంగల్ మేనేజర్ ఎం శ్రీధర్ బిగెక్స్ పత్తి రకం అన్ని వాతావరణలకు అనుకూలంగా ఉండి అధిక వర్షాలను తట్టుకోవడంతోపాటు పెద్ద పెద్ద కాయలతో ఐదు పచ్చలు ఉండి ఒక్కొక్క పచ్చలు 8 నుంచి 9 గింజలు ఉంటాయని బరువైన పెద్ద కాయ పతి తీయుటకు చాలా సులభంగా ఉంటుంది పెద్ద కాయలతో దగ్గర దగ్గర కాపు ఉండి పంట తొందరగా రావడంతో గులాబీ రంగు నుండి బయటపడుతుందని రెండో పంటకు మొక్కజొన్న వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని వివరించారు క్షేత్ర ప్రదర్శన లో మురుగుమల్ల, ఎర్రబెల్లి గూడెం, మేచిరాజుపల్లి, కొత్త తండా, అజ్మీర్ మంగ్య తండా రైతులు పాల్గొన్నారు ఇట్టి పంటను చూసిన రైతులు హర్షం వ్యక్తం చేశారు అనంతరం కంపెనీ ప్రతినిధి బాధావత్ వీరస్వామి వరంగల్ మేనేజర్ శ్రీధర్, డిస్ట్రిబ్యూటర్ సపవట్ రంజిత్ రైతు బొబ్బల లింగారెడ్డికి చిరు సన్మానం చేశారు






# నవ రాత్రులు ఎంతో ప్రత్యేకం మాజీ సర్పంచ్ రాజిరెడ్డి

**దోమ సమయజ్యోతి ప్రతినిధి అక్టోబర్ 1**

దుర్గా భవాని నవ రాత్రులను గ్రామాల్లో ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని దోమ గ్రామ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని దుర్గా మాత దగ్గర చాకలి శ్రీనివాస్ ఏర్పాటు చేయించిన అన్న దానం కార్యక్రమంలో రాజిరెడ్డి పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న దానం మహా గొప్ప దానం అని దసరా సందర్భంగా దుర్గా మాత ప్రత్యేకతను చాటారు. ఈ కార్యక్రమంములో గ్రామ ప్రజలు పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.





# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే ప్రయత్నం

## గోర్ బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు వినోద్ జాదవ్

**దోమ సమయజ్యోతి ప్రతినిధి అక్టోబర్ 1**

హైదరాబాద్:లంబాడీలను షెడ్యూల్డ్ తెగల జాబితా నుండి తొలగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇటీవల జరిగిన సభలో పైపతి అరుణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా గోర్ బంజారా సమాజంలో కలకలం రేపాయి. గోర్ బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు వినోద్ జాదవ్ మాట్లాడుతూ, "షెడ్యూల్డ్ తెగల జాబితా నుండి తొలగింపు జరిగితే గోర్ బంజారా యువతకు విద్య, ఉద్యోగ, ఆర్థిక అవకాశాలపై తీవ్రమైన నష్టం కలుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంపై మౌనం పాటించడం ఆందోళన కలిగిస్తోంది" అని పేర్కొన్నారు.ఆయన చారిత్రక అంశాలను గుర్తు చేస్తూ చెప్పారు, "బ్రిటిష్ కాలంలోనే బంజారాలను ప్రత్యేక వర్గంగా గుర్తించారు. స్వాతంత్ర్యం తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో షెడ్యూల్ 5, షెడ్యూల్ 6 ద్వారా రక్షణ కల్పించారు. ముఖ్యంగా 1976లో వచ్చిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సవరణ చట్టం ద్వారా లంబాడీలు, బంజారాలను దక్షిణ భారత రాష్ట్రాల్లో అధికారికంగా షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించారు. ఈ జాబితా నుండి తొలగించే అధికారం ఎవరికీ లేదు" అని స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కోయగుండు %-% లంబాడి %-% బంజారా %-% గోర్ బంజారా వంటి సోదర జాతుల మధ్య విభేదాలు రగిలించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. "మన రిజర్వేషన్లపై కుట్ర జరుగుతోందన్న అనుమానం బలపడుతోంది. రాబోయే స్థానిక ఎన్నికల్లో గోర్ బంజారా సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి" అని హెచ్చరిక జారీ చేశారు.యువతకు ప్రత్యేక పిలుపునిస్తూ వినోద్ జాదవ్ చెప్పారు:రాష్ట్రవ్యాప్తంగా యువకులు మేలుకోవాలి. మన హక్కులను మనమే కాపాడుకోవాలి. పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా అందరం ఐక్యతతో ముందడుగు వేయాలి. తండాల్లోని ప్రతి వాసికి జరుగుతున్న అన్యాయాన్ని యువతే తెలియజేయాలి. అవగాహన లేని వారికి అవగాహన కల్పించాలి. ఈ పోరాటం ఎందుకోసమో స్పష్టంగా వివరించి భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలి. లంబాడీల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి



# వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రులు

## మహిషాసుర మర్దిని గా పూజలు అందుకున్న దుర్గామాత

**మెదక్ జిల్లా /కొల్చారం / సమయజ్యోతి/ అక్టోబర్ 01**

మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రంగురంగుల మండపాలలో విద్యుత్తు దీపాల అలంకరణల మధ్య అమ్మవారు పదవ రోజు మహిషాసురమర్ధిని(సిద్ధిదాత్రి)దేవి రూపంలో అమ్మవారి అలంకరణ మరియు భక్తులకు దివ్యదర్శనం ఇవ్వగ మండల కేంద్రం శివాలయం అవరణలో ఏర్పాటుచేసిన మండపం వద్ద అమ్మవారికి పదవ రోజు పాలట జయంతి శివకుమార్ గౌడ్ దంపతులు వేద పండితులు కోలా చల శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య వైబవంగా పూజ నిర్వహించారు. మాల ధారణ చేసిన భక్తులకు ముత్యం రఘు ఆధ్వర్యంలో నవరాత్రులు అన్నదానం అల్పాహారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, గంగసాని రాజిరెడ్డి ,చౌరి గారి చిన్న రాములు, పట్లూరి నర్సింలు, నింగోళ్ల చెన్నయ్య,బొజ్జ వెంకటరమణ, భాస్కర్, ఆకుల సిద్ధిరాములు, కుమ్మరి నాగరాజు, అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, తమ్మలి సంతోష్, దేవన్న గారి ప్రశాంత్, ఎండుగుల కృష్ణ, పెద్దాపురం రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# కొల్చారం మండల ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు

## కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్

**మెదక్ జిల్లా / కొల్చారం / సమయజ్యోతి/ అక్టోబర్ 01**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దసరా సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ కొల్చారం మండల ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తూ, ప్రజలు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి ఆకాంక్షిస్తాయి. ప్రజలందరూ సుఖ శాంతులతో, సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ దసరా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు

# మరోసారి తన గొప్ప మనసుతో ముందుకోచ్చిన తెలంగాణ వాది ఓరుగంటి కుమారస్వామి

**వరంగల్ జిల్లా (సమయజ్యోతి) అక్టోబర్ 1**

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగం పేటలో,మెట్టు సోమయ్య గత కొన్ని రోజులుగా ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి కుటుంబానికి ఈ దసరా పండుగకు సరిపోను ఇంటి సామానుతో పాటు 25 కేజీ ల బియ్యాన్ని ఇస్తూ వారికి మనో ధైర్యాన్ని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కుమారస్వామి తో పాటు పర్వతపు వీరన్న, మద్దికాల శ్రీను, ఎల్లాచారి, ప్రశాంత్ తదితరులు కూడా వెంట ఉన్నారు



# టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ

## ఆల్ టైమ్ హైయ్యెస్ట్ రేటింగ్స్



టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్?లో ప్రస్తుతం టాప్ ర్యాంక్?లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్?లో ఈ ఫార్మాట్?లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్? కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్? రికార్డ్? కొట్టాడు.కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్?లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్? సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్? విషయానికొస్తే ఆసియా కప్?లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్?కు చేరుకున్నాడు.బౌలింగ్ విషయానికొస్తే, టీమ్‌ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్? ప్లేస్?లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్?లో 17 వికెట్లతో టాప్?లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్?తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్?లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్?తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్?లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్‌ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్?ల్లో 200.00 స్ట్రైక్ రేట్?తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్?లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్?గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్?తో 6 ఇన్నింగ్స్?ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్?లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్?తో భారత్?ను విజేతగా నిలిపాడు.

# టిమ్ రాబిన్సన్ ఊహకందని ఊచకోత



న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన తొలి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో, న్యూజిలాండ్‌కు చెందిన యువ బ్యాట్స్‌మెన్ టిమ్ రాబిన్సన్ తన అద్భుతమైన సెంచరీతో అందరి దృష్టిని ఆకర్షించాడు. కేవలం 23 ఏళ్ల వయసులోనే, అతను తన కెరీర్‌లోని తొలి టీ20ఐ శతకాన్ని సాధించి, ఎన్నో కీలక రికార్డులను అధిగమించి, క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించాడు. మౌంట్ మాంగనుయ్ వేకగా జరిగిన ఈ మ్యాచ్‌లో, ఆస్ట్రేలియా టాస్ గెలిచి న్యూజిలాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిం. అయితే, న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే తడబడిం. కేవలం 6 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో, మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన టిమ్ రాబిన్సన్ అద్భుతంగా రాణించాడు. రాబిన్సన్ 66 బంతుల్లో 106 పరుగులు (నాటౌట్) చేసి, 6 ఫోర్లు, 5 సిక్సర్లతో చెలరేగి, న్యూజిలాండ్‌ను గౌరవప్రదమైన 181/6 స్కోరుకు చేర్చాడు. ఈ సెంచరీతో అతను కొన్ని ముఖ్యమైన రికార్డులను నెలకొల్పాడు. టిమ్ రాబిన్సన్ తన సెంచరీలో బౌండరీల (ఫోర్లు, సిక్స్‌లు) ద్వారా 66 పరుగులు సాధించాడు. దీని ద్వారా, అతను అంతకుముందు బాబర్ ఆజమ్ (2023లో న్యూజిలాండ్‌పై 62 బౌండరీ పరుగులతో సెంచరీ) పేరిట ఉన్న ఒక %20×% సెంచరీలో బౌండరీల ద్వారా ఎక్కువ పరుగులు చేసిన రికార్డును బద్దలు కొట్టాడు.బౌండరీ పరుగుల రికార్డులో రోహిత్ శర్మ కూడా రాబిన్సన్ కంటే వెనుకబడ్డాడు. రాబిన్సన్ న్యూజిలాండ్ తరఫున %20×% సెంచరీ సాధించిన వారిలో రెండవ అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలో ఎదురైన ఒత్తిడిని తట్టుకుని, డారిల్ మిచెల్ (34)తో కలిసి కీలకమైన 92 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, జట్టును పతనంలో నుంచి బయటపడేశాడు. అయితే, టిమ్ రాబిన్సన్ అద్భుత సెంచరీ న్యూజిలాండ్‌కు విజయాన్ని అంందించలేకపోయిం. 182 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ (43 బంతుల్లో 85 పరుగులు) అద్భుతమైన బ్యాటింగ్‌తో సునాయాసంగా ఛేదించిం. ఆస్ట్రేలియా కేవలం 16.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 185 పరుగులు చేసి, 6 వికెట్ల తేడాతో విజయం సాధించిం. ఈ విజయంతో ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల %20×% సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లిం. మొదటి %20×% మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓడిపోయినప్పటికీ, యువ సంచలనం టిమ్ రాబిన్సన్ తన అరంగేట్రం శతకంతో క్రికెట్ ప్రపంచానికి తన గురించి తెలియజేశాడు. అతని ఇన్నింగ్స్ బాబర్ ఆజమ్, రోహిత్ శర్మ వంటి గ్గజాల రికార్డులపై చర్చకు తెరలేపిం. భవిష్యత్తులో రాబిన్సన్ ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి.

# శ్రీలంకపై భారత్ సూపర్ విక్టరీ

2025 మహిళల వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసిం. శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్?లోనే భారత్ ఘన విజయం సాధించిం. గువాహటి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్?లో శ్రీలంకపై టీమ్‌ఇండియా 59 పరుగుల తేడాతో నెగ్గిం. డక్ వర్త్ లూయిస్ ప్రకారం 47 ఓవర్లలో 271 పరుగుల ఛేదనలో దిగిన లంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయ్యిం. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ 3, స్నేహ్ రానా, శ్రీ చరణి చెరో 2, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్, అమన్?జోత్ కౌర్ తలో 1 వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మ్యాచ్?ను ఇరుజట్లకు 47 ఓవర్లకు కుంచారు. భారత్ 269-8 పరుగులు చేసిం. ఇక డక్?వర్త్ లూయిస్ ప్రకారం శ్రీలంక టార్గెట్?ను 271గా నిర్ణయించారు. ఈ ఛేదనలో లంక 30 పరుగులకు తొలి వికెట్ కోల్పోయిం. ఓపెనర్ హాసిని పెరీర (14 పరుగులు)ను క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసిం. ఆ తర్వాత వన్? డౌన్?లో వచ్చిన సమరవిక్రమ (29 పరుగులు)తో కెప్టెన్ అటపట్టు (43 పరుగులు) మంచి భాగస్వామ్యం నిర్మించిం. రెండో వికెట్ కు ఈ ఇద్దరూ 52 పరుగులు జోడించారు.ఈ జోడీని జట్టు స్కోర్ 82 వద్ద దీప్తి శర్మ విడగొట్టిం. అటపట్టు 43 పరుగులకు ఔట్ అయ్యిం. ఆ తర్వాత లంక వికెట్లు త్వరత్వరగా కూలాయి. సమరవిక్రమ (29), వింశీ గుణరత్నే (11), కవిశ దిల్హారీ (15), అనుష్క సంజీవని (6) స్వల్ప స్కోర్లకే ఔట్ అయ్యారు. దీంతో 140 రన్స్?కు లంక 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిం. అంతకుముందు తొలుత బ్యాటింగ్? చేసిన టీమ్‌ఇండియా 47 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసిం. అమన్ జోత్ కౌర్ (57 పరుగులు), ఆల్?రౌండర్ దీప్తి శర్మ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో స్నేహ్ రానా (28 పరుగులు, 15 బంతుల్లో) రఫ్ఫాడించిం. వీళ్లతోపాటు ప్రతీకా రావల్ (37 పరుగులు), హర్లీన్ డియోల్ (48 పరుగులు), హర్మన్?ప్రీత్ కౌర్ (21 పరుగులు) ఆకట్టుకున్నారు. లంక బౌలర్లలో ఇనోకా రనవీర 4 వికెట్లు దక్కించుకుంది. ఉదేశిక ప్రబోధిని 2, కులసూరియా, చమరి ఆటపట్టు తలో 1 వికెట్ పడగొట్టారు.



# పీసీబీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయండి



మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ బాధ్యతల నుంచి మోహ్‌సీన్ నఖ్వీ తప్పుకోవాలని ఆ జట్టు మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్ చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు వైఫల్యం నేపథ్యంలో అఫ్రిది ఈ ప్రతిపాదన చేశాడు. పాకిస్థాన్ మంత్రిగా.. పీసీబీ ఛైర్మన్‌గా నఖ్వీ న్యాయం చేయలేకపోతున్నాడని అభిప్రాయపడ్డాడు. పాకిస్థాన్ క్రికెట్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపే ఛైర్మన్ కావాలని అఫ్రిది నొక్కి చెప్పాడు.ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు భారత్ చేతిలో ఘోర పరాజయాలను ఎదుర్కొంది. భారత్‌తో ఆడిన మూడు మ్యాచ్‌లకు మూడింటిని పాకిస్థాన్ ఓడిపోయింది. ఫైనల్లో పోటీ ఇచ్చినా తొలి రెండు మ్యాచ్‌ల్లో చిత్తయ్యింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా కూడా నఖ్వీ వ్యవహరిస్తున్నాడు. కీలక పదవుల్లో ఉన్న నఖ్వీ పూర్తిగా సలహాదారుపై ఆధారపడుతున్నాడని అఫ్రిది ఆరోపించాడు.పీసీబీ ఛైర్మన్, పాకిస్థాన్ మంత్రి అయిన మోహ్‌సిన్ నఖ్వీ సాబ్‌కు నా అభ్యర్థన, సలహా ఏంటంటే.. పీసీబీ ఛైర్మన్ బాధ్యతల నుంచి వీలైనంత త్వరగా తప్పుకోవాలి.

# క్రీడల్లోకి రాజకీయాలను తేవొద్దు

## మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ

తాజాగా ముగిసిన ఆసియకప్ ఎన్నడూ లేని విధంగా వివాదస్పదంగా జరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా, ఇండియా, పాకిస్తాన్ ప్లేయర్ల ప్రవర్తనతో ఈ సారి ట్రోఫీ హాట్ హాట్ గా నడిచిం. పెహల్గాం దాడికి నిరసనగా భారత క్రికెటర్లు.. పాక్ క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేసేందుకు నిరాకరించారు. రెండు లీగ్ మ్యాచ్ లతోపాటు, ఫైనల్ ముగిశాక కూడా వారు ఈ విధంగానే ప్రవర్తించారు. అలాగే పాక్ క్రికెటర్లు కూడా మైదానంలో లేకిగా ప్రవర్తించారు. బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ తుపాకితో కాల్చుతున్నట్లుగా సంబరాలు చేసుకోగా, బౌలర్ హారీస్ రవూఫ్ ఫైటర్ జెట్లు నేలకూలినట్లుగా గెశ్చర్ వేసి, ఐసీసీతో మొట్టికాయలు వేసుకున్నారు. ఈక్రమంలో టోర్నీలో దాయాదుల మధ్య జరిగిన మూడు మ్యాచ్ లు హాట్ గా నడిచాయి. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్ లో పాక్ పై 5 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కప్పును సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓవరాల్ గా ఈ టోర్నీలో మూడుసార్లు పాక్ ను ఇండియా చిత్తు చేసిం. తాజాగా ఇండియా, పాక్ ఆటగాళ్ల తీరుపై 1983 వన్డే ప్రపంచకప్ విన్నింగ్ జట్టులో సభ్యుడు, మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ వ్యాఖ్యానించాడు. క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని కిర్మాణీ ఘాటుగా విమర్శించాడు. తాము ఆడిన కాలంలో ఆటను, రాజకీయాలను వేర్వేరుగా చూసేవాళ్లమని, ఇండియా నుంచి పాక్ కు, పాక్ నుంచి ఇండియాకు ఆటగాళ్లు వచ్చి మ్యాచ్ లు ఆడేవారని, అయితే ప్రస్తుత తరుణంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆసియాకప్ లో ఇరుదేశాల క్రికెటర్లు .. రాజకీయాలను ఆటల్లోకి తీసుకొచ్చారని ఆక్షేపించాడు.ఆసియాకప్ లో ఆటగాళ్ల ప్రవర్తన చూసి చాలా సిగ్గుగా అనిపించిందని, ఈతరం ఆటగాళ్లకు ఏమైందని కిర్మాణి వ్యాఖ్యానించాడు. ఆసియాకప్ లో జరిగినది విచారకరమైందని, ఈ విషయంపై స్పందించాలని తనకు ఎన్నో మెసేజీలు వచ్చాయని పేర్కొన్నాడు. క్రికెట్ జెంటిల్మన్ గేమ్ అని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఈసారి ఆసియాకప్ నిర్వహణ వివాదాలకు గురైన సంగతి తెలిసిందే. పాక్ హోం మంత్రి, పీసీబీ ఛీఫ్, ఏసీసీ అధ్యక్షుడు అయిన మోహ్సిన్ నఖ్వి నుంచి కప్పును స్వీకరించబోమని, టీమిండియా తేల్చి చెప్పడంతో నఖ్వి ఆ కప్పును తన వెంట తీసుకెళ్లడం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యిం. తాజాగా జరిగిన ఘటనలు క్రికెట్ ప్రేమికులను నివ్వెరపరుస్తున్నాయని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.



# నేపాల్ బౌలర్ల ధాటికి కుప్పకూలిన వెస్టిండీస్

## కేవలం 83 పరుగులకే ఆలౌట్..

నేపాల్ నిర్ణీత ఓవర్లలో 173 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఆరంభంలో అకీల్ హొసేన్, కైల్ మేయర్స్ దెబ్బకు తడబడినప్పటికీ, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా చెరో హాఫ్ సెంచరీ సాధించి జట్టును ఆదుకున్నారు. అనంతరం 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్, నేపాల్ బౌలర్ల ధాటికి చేతులెత్తేసింది. కేవలం 83 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. నేపాల్ బౌలర్ మహమ్మద్ ఆదిల్ ఆలం నాలుగు వికెట్లతో విండీస్ పతనాన్ని శాసించాడు. ఇది టీ20 క్రికెట్‌లో ఒక అసోసియేట్ జట్టు చేతిలో పూర్తిస్థాయి సభ్యత్వ జట్టు నమోదు చేసిన అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. గతంలో 2014లో నెదర్లాండ్స్‌పై ఇంగ్లండ్ 88 పరుగులకు ఆలౌట్ అయిన రికార్డును ఇది బద్దలు కొట్టింది. మ్యాచ్ అనంతరం నేపాల్ ఆటగాడు ఆసిఫ్ షేక్ మాట్లాడుతూ, “ఈ పిచ్‌పై 160 పరుగులు మంచి స్కోరని భావించాం. నెమ్మదిగా ఆడి భాగస్వామ్యం నిర్మించాలనుకున్నాం, అదే చేశాం. మా దేశంలో క్రికెట్ ఒక పండుగలాంటిది. మాకు మద్దతు ఇచ్చే అభిమానులకు కృతజ్ఞతలు. సిరీస్‌ను 3-0తో గెలవాలని అనుకుంటున్నాం” అని తెలిపాడు. విండీస్ కెప్టెన్ అకీల్ హొసేన్ మాట్లాడుతూ, నేపాల్ విజయాన్ని ప్రశంసించాడు. నేపాల్‌పై సులువుగా గెలుస్తామని అందరూ అనుకున్నారని, కానీ వారు బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించారన్నారు. ఈ గెలుపునకు వారు పూర్తిగా అర్హులని వ్యాఖ్యానించారు. ఈ చారిత్రక విజయం టీ20 క్రికెట్‌లో వర్ధమాన జట్లు కూడా సత్తా చాటగలవని మరోసారి నిరూపించింది.



# మన శంకర వరప్రసాద్ గారు


శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.




# ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్

'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.




# ప్రకాశ్,సింగర్ సైంధవిల వైవాహిక బంధానికి తెర

## పరస్పర అవగాహనతో విడాకులు

ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్, సింగర్ సైంధవి వైవాహిక బంధంగా ముగిసింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతు న్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. దాంతో దాదాపు 12 సంవత్సరాల వైవాహిక బంధం ముగిసిపోయింది. ఇద్దరు గతకొంతకాలంగా వేర్వేరుగా ఉంటూ వస్తున్నారు. ఈ ఏడాది మార్చి 24న చెన్నైలోని మొదటి అదనపు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి సెల్వ సుందరి ఆరు నెలల గడువు గడువు ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 25న మరోసారి పిటిషన్ విచారణకు వచ్చింది. జీవీ ప్రకాశ్, సైంధవి ఇద్దరూ స్వయంగా కోర్టుకు హాజరై విడిపోవాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఈ దంపతులకు కుమార్తె ఉంది. ఎవరి వద్ద ఉంటుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. తన సంరక్షణలోనే ఉంటుందని సైంధవి చెప్పగా.. జీవీ ఇందుకు అభ్యంతరం చెప్పలేదు. ఈ క్రమంలో కోర్టు విడాకులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

జీవీ ప్రకాశ్ ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మేనల్లుడు. కోలీవుడ్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే, హీరోగానూ పలు చిత్రాల్లో నటించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు సంగీతం అందించాడు. సైంధవి 12వ సంవత్సరాల వయసులో ఓ టీవీ షో సింగర్‌గా గుర్తింపు పొంది. విక్రమ్ అన్నియన్ (తెలుగులో అపరిచితుడు) చిత్రంతో సినీరంగంలోకి సింగర్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో పాటలు పాడింది. తెలుగులో తొలిసారిగా ఎంఎం కిరవాణి సంగీత దర్శకత్వం వహించిన 'గంగోత్రి' సినిమాలో 'రైలుబండి' పాటను ఆలపించింది. ఈ తర్వాత నాగార్జున డాన్ సినిమాలో 'ముద్దే పెట్టు ముద్దేపెట్టు' సాంగ్‌ను ఆలపించింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో పాటలు పడింది.వాస్తవానికి సైంధవి జీవీ ప్రకాశ్‌కు చిన్ననాటి స్నేహితురాలు. ఇద్దరు దాదాపు 12 సంవత్సరాల పాటు ప్రేమించుకొని 2013 జూన్ 27న పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఓ పాప సైతం ఉన్నది. ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయని సమాచారం. దాంతో ఇద్దరు విడిపోయాలని నిర్ణయించుకున్నారు.






గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.

# సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు నటి దీపికా పదుకొణె సమాధానం

# తేరే ఇష్క్ మే టీజర్ విడుదల

బాలీవుడ్‌లో 'రాన్‌జానా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో హీరో ధనుష్ మరోసారి చేతులు కలిపారు. ఈ జంట కొత్త సినిమా 'తేరే ఇష్క్ మే' పేరుతో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీతో పాటు తమిళ భాషలో కూడా ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా కొత్త లుక్‌లో కనిపించ బోతున్నారు. కృతి సనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో ధనుష్ పాత్రలోని భావోద్వేగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రేమలో మోసపోయిన వ్యక్తి ఆవేదనను ఆయన శైలిలో చూపించగా.. 'నా తండ్రి అంత్యక్రియలకు బనారస్ వెళ్లాను.. నీ కొత్త జీవితం కోసం పవిత్ర గంగాజలం తెచ్చాను. కనీసం నీ పాత పాపాలు కడుక్కో' అని కృతితో చెప్పే డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది.



# గ్రామీణ నేపథ్యంలో సాగిన ఇడ్లీకొట్టు

'ఓజీ' సినిమాతోనే బాక్సాఫీస్ దగ్గర దసరా జోరు మొదలైంది. ఆ సందడిని మరింత పెంచేలా కన్నడ నుంచి... తమిళం నుంచి పండగ సినిమాలొస్తున్నాయి. అందులో భాగంగా వచ్చిన చిత్రమే 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు. పెద్దగా హడావుడి లేకుండానే సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా? శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది? మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి? మీరాతో అతని పెళ్లి జరిగిందా? తదితర విషయాలను తెరకెక్కించారు.సొంతూరుకి వెళ్లామంటే అక్కడ కనిపించే ప్రతి చెట్టు, కొట్టు, బడి, గుడి, తారసపడే వ్యక్తులు, పలకరింపులు... ఇలా ప్రతిదీ ఓ కథ చెబుతానంటుంది. ప్రతి జ్ఞాపకం ఓ సినిమానే. ధనుష్ కూడా తాను పుట్టి పెరిగిన ఊరికి వెళ్లినప్పుడు మెదిలిన జ్ఞాపకాలు... అక్కడి ఒక సాధారణ ఇడ్లీ కొట్టు స్ఫూర్తితోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ఆరంభంలోనే ప్రకటించాడు. నిజ జీవిత పాత్రలు, సంఘటనల నుంచి వచ్చిన ఈ కథతో వెంటనే కనెక్ట్ అయిపోతారు. ముఖ్యంగా ఉన్న ఊరునీ, కన్నవాళ్లనీ వదిలి పరుగులు పెడుతున్న ప్రతి ఒక్కరికీ తెరపై తమ జీవితాన్ని చూసుకున్నట్టే అనిపిస్తుంది. మనవైన మూలాల్ని ఆవిష్కరించే ఇలాంటి కథలకు ప్రేక్షకుల్ని కనెక్ట్ చేయడం సులభమే కావొచ్చు కానీ, ఆ కథని రెండున్నర గంటలపాటు అంతే ఆసక్తికరంగా నడిపించడంలోనే అసలైన సవాళ్లు ఉంటాయి. ఈ విషయంలో ధనుష్ ప్రథమార్ధం వరకూ విజయవంతమయ్యారు. సెకండాఫ్‌లో ఆయన కథని మరో దారి పట్టించినట్టు అనిపిస్తుంది. దాదాపు సన్నివేశాలు ఆకాశ్ (అరుణ్ విజయ్) ఈగో చుట్టూనే సాగడంతో అదొక కథ, ఇదొక కథ అన్న భావన కలుగుతుంది. మళ్లీ పతాక సన్నివేశాలతో అసలైన ఇడ్లీ కొట్టు కథలోకి వచ్చేసినట్టు అనిపిస్తుంది.ఆరంభ సన్నివేశాలతోనే ధనుష్ సొంతూరుకి తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. శివ కేశవులు చనిపోవడంతో కథ ఆసక్తికరంగా మారుతుంది. తండ్రి నడిపిన ఇడ్లీ కొట్టుని మురళి ఏం చేశాడు? దానిపై ఓ నిర్ణయానికొచ్చాక అతను ఎలాంటి పాట్లు పడ్డాడు?



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685